సీతారామ వైభవం

క్రం. 86   13045

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

సీతారామ శతకము

గ్రంథకర్త

పరుచూరి సీతారామాచార్యులు
—చినకోండ్రుపాడు

1936

[వెల 0-2-0.

శ్రీరామ

సీతారామ శతకము

గ్రంథకర్త

పరుమూరి సీతారామాచార్యులు,

చినకొండ్రుపాడు

మొదటికూర్పు 500 ప్రతులు.

చంద్రికాప్రెస్ - గుంటూరు

1936

కాపీరైట్]

[వెల 0-2-0.

ఈశతకరాజమండలి పద్యములు కీర్తనలు నాసమ్మతిలేనిది అన్యులు యేపాత్రములందును ముద్రించకూడదు. అట్లుముద్రించిన యెడల నేను జరిగించు చర్యలకు బద్ధులై యుందురు.

ఇట్లు.

పి. సీతారామాచార్యులు.

శ్రీరామ

విజ్ఞప్తి

పరమభాగవత బృందంబులకెల్లరకు సాష్టాంగవందన శతసహస్రంబు లొనర్చి విన్నవించు కొనుచున్న చిన్నమనవి.

భగవదవతారాది భక్తి జ్ఞానవైరాగ్యాది యుక్తంబును, కందచంపకోత్పలాది వృత్తసంయుతంబులై మృదుమధురగాంభీర్యాది సుశబ్దజాలశోభితంబులై, నొప్పారు శతకరాజంబు లమేయంబులుగను, భక్తజనహృదయోల్లాసంబుగను, సత్కవీంద్రోత్తములు, విరచించియున్నను, ప్రతిమనుజుండును, సర్వకాల సర్వావస్థలయందును, సర్వేశ్వరుని ధ్యానించుటయే సర్వోత్తమంబని పెక్కుపురాణాదులు దెల్పుచున్న వను నుడు లాలించుచును, భగవత్కైంకర్యాదులం దత్యంతప్రీతిగల శ్రీమత్పరుచూరి సీతారామాచార్యుల గారి వలన కించిద్జ్ఞానంబుచే రచించబడిన శ్రీసీతారామ శతకము భక్తియుక్తమై విరాజిల్లుచున్నదని నాయభిప్రాయము.

ఈశతకంబును తిలకించిన జ్ఞానవృద్ధులు యిందలి నెరసులను క్షీరనీరంబులభేదించు, మరాళంబురీతిని సవరించి వీరికి మనసోత్సాహం బభివృద్ధిజేయుదురుగాతయని ప్రార్థించుచున్నాను.

క. సీతారామాచార్యులు
సీతాపతిశతకమెల్ల చెల్వుగజెప్పన్
ప్రీతిన్ జూచి పఠించితి
సీతాపతినామ మధుర సింధు వనదగున్. 1

క. సీతారామాచార్యుని
భూతేశుని గొల్చుభక్తి పూర్ణులు మది సం
ప్రీతిన్ బ్రోతురుగావుత
సీతాపతి భక్తులకును చేమోడ్పెడుదున్. 2

క. సీతాపతిపూజాదుల
నాతతమును జేయు వీరి కతిశయభక్తిన్
ఖ్యాతియు నాయువు సిరులిడి
సీతేశుడు బ్రోచుగాత చిరతర కృపతోన్. 3

శ్రీ యువ సం॥ మాఘ శు ౧౦ ఆదివారము 2 2 1936	ఇట్లు విన్నవించుకొను పరమభాగవత విధేయుడు, బలభద్రపాత్రుని వెంకటసుబ్బయ్య, గుంటూరుతాలూకా చినకొండ్రుపాటినివాసుడు, సదరుగ్రామబోర్డుస్కూలు ద్వితీయోపాధ్యాయుడు.

శ్రీసీతారాముల వారిసహాయము.

అ భి ప్రా య ము.

అయ్యా !

చినకొండ్రుపాటి కాపురస్థుడు పరుచూరి సీతారామాచార్యులువారు రచియించిన కందపద్యావళి శతకరాజమును నేను స్వయముగా సాంతముగా చూచినాను. అందులోని ప్రభావము క్షీరంబున కల్పిన శర్కరరీతి ఆపద్యాళిచవి అమృతతుల్యమై కర్ణానందమై నొప్పుచున్నది. దీనిని పఠించినవారికి విష్ణులోకనివాససిద్ధి గలుగును.

కంభంపాడి
సత్తెనపల్లితాలూకా
19-2-1936

ఇట్లు భగవద్విధేయుడు,
కొర్రపాటి వెంకటసుబ్రహ్మణ్యం.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

సీతారామ శతకము

శ్రీ సీతాపతి నీకృప
చే సీతారామయనెడు చెల్వగు శతకం
బాసతో దెల్పితి గొను మిది
శ్రీసతినుత కొండ్రపాటి సీతారామా. 1

క. శ్రీకమలోదర రామా
శాకోదరతల్పరామ కలుషవిరామా
పాకారివినుతరామా
శ్రీకరచినకొండ్రపాటి సీతారామా. 2

క. క్షీరాబ్ధిని గల్గిన సుధ
నారీమణివగుచు సుధను నసురుల కిడక
కూరిమితో సురల కొసగిన
శ్రీరమణా కొండ్రపాటి సీతారామా. 3

క. కరి ప్రహ్లాదుల గాచిన
నరహరి నిను నమ్మియుంటి నారదవరదా
కరుణతో గావుము దేవా
సిరిగల్గిన కొండ్రపాటి సీతారామా. 4

క. పరమదయాబ్ధీ మురహర
స్థిరముగ నీ సేవజేతు జిరతరభక్తిన్
కరుణతో గావుము దేవా
సిరివర శ్రీకోండ్రుపాటి సీతారామా. 5

క. దురమున దనుజుల కరములు
శిరములు ఖండించినట్టి శ్రీకరరామా
చరణంబుల దరిజేర్చుము
సిరిపతి చినకోండ్రుపాటి సీతారామా. 6

క. క్రూరుడు దుశ్శాసను డా
నారీమణి వలువ లొలువ నతిజేయ నినున్
చీర లొసంగిన దేవా
శ్రీరమనుత కోండ్రుపాటి సీతారామా. 7

క. పురహరవందితచరణా
శరణాగతరక్షణుండ జగదభిరమణా
మొర విని వరము లొసంగుము
సిరి గూడిన కోండ్రుపాటి సీతారామా. 8

క. మారుతివాహన రామా
మారజనక కైటభారి మర్దన భీమా
శ్రీరామ రామ రామా
సిరి కిరవగు కోండ్రుపాటి సీతారామా. 9

క. పరమేష్ఠిని రక్షించిన
భరతాగ్రజ నన్ను గావ భారం బగునా

పురహరవందిత బోవ్రుము
సిరినిండిన కోండ్రుపాటి సీతారామా. 10

క. శిరమున రతనపు మకుటము
యురమున లక్ష్మిని ధరించి యుండెడి రూపున్
దరిశించెన దయ జూపుము
సిరి తరుచగు కోండ్రుపాటి సీతారామా. 11

క. హరి నీవే సతమని మది
మరిమరి నిను వేడుచున్న మనవిని విని, యో
కరుణాకర కాపాడుము
సిరిమించిన కోండ్రుపాటి సీతారామా. 12

క. శ్రీరామ రామ రామా
క్షీరాంబుధిశయన రామ శివకర రామా
కారుణ్యాంబుధి సోమా
శ్రీరమయుత కోండ్రుపాటి సీతారామా. 13

క. పరమాత్మా పరమేశా
దురితంబులు దోలుమయ్య దూషణ హరణా
సిరుడవు శుభకరచరణా
సిరినిలయా కోండ్రుపాటి సీతారామా. 14

క. జగదుద్ధారక దేవా
నగరాజసమానధీర నాళీకాక్షా
ఖగరాజవరద కడు వా
సిగ నుండిన కోండ్రుపాటి సీతారామా. 15

క. విజితేంద్రియ పాటించెద
త్రిజగంబుల నీనుకీర్తి త్రిదశేంద్రనుతా
భుజగేంద్రశయన శ్రీసర
సిజనేత్రా కోండ్రుపాటి సీతారామా. 16

క. రామా నీ సరిదైవము
భూమండలమందు వెదక పూజ్యం బయ్యెఁ
సోమార్కనయన కుండిన
సీమాచినకోండ్రుపాటి సీతారామా. 17

క. కొంచెవు సుఖదుఃఖములకె
మించుచు తగ్గుచును నుంటి మీ మహిమాదుల్
నెంచెదు బుద్ధిడు [illegible]
చించకు చినకోండ్రుపాటి సీతారామా. 18

క. సంజాతరహిత విను మీ
కంజలి యొనరింతు గామ నార్తశరణ్యా
నెంజిలులను మాన్పుట మో
చించుము చిన్నకోండ్రుపాటి సీతారామా. 19

క. నీరజలోచన భవ సం
సారాబ్ధిని గూలనీక సాకుము తండ్రీ
శ్రీరఘువంశోత్తమ ల
క్ష్మీరమణా కోండ్రుపాటి సీతారామా. 20

క. కరచరణా ద్యష్టాంగము
లిరవొందగ సాచి మ్రొక్కిడితిని రామా

దర ముంచియు దరి జేర్పుము
చిరత రకృప కోండుప్రాటి సీతారామా. 21

క. మీ చరితము లతిశయములు
మీ చరితము దెలుపవశమ మిత్రకులేశా
మీ చరితమె పరసీయము
శ్రీచరణా కోండుప్రాటి సీతారామా. 22

క. స్నానోదక వసతులు మరి
నానార్థము లొసగి బ్రోతు వఖిలజగముల్
జానకిపతి శ్రితరక్షక
శ్రీనుతపద కోండుప్రాటి సీతారామా. 23

క. ఆదిమ యంత రహితుడవు
పాదము వసనములు వస్తుసమితి నొసంగే
నీ దయ యెంతని పొగడుదు
శ్రీదయితా కోండుప్రాటి సీతారామా. 24

క. తల్లియు దండ్రియు బాంధవు
లెల్లసఖులు గురువు దాత లెల్లరు నీవే
ముల్లోక రక్షకుడ విల
సిల్లెడు చినకోండుప్రాటి సీతారామా. 25

క. దిక్కువే రఘురామా
దిక్కువే సుగుణధామ దేవలలామా
మొ్రక్కిటి నీపదములు చే
జిక్కెను విడ కోండుప్రాటి సీతారామా. 26

క. కుండలిశయన త్రివిక్రమ
చండాంశుసమాన తేజ చక్రపాణి కో
దండధరా దనుజాళుల
చెండిన చినకోంఢ్రుపాటి సీతారామా. 27

క. కేశవ నారాయణ హృషి
కేశా శ్రీపద్మనాభ కేలోద్ధృ హారీ
నాశరహిత మధుసూదన
శ్రీశా చినకోండ్రుపాటి సీతారామా. 28

క. దామోదర సంకర్షణ
శ్యామాంగా వాసుదేవ శాంతస్వరూపా
ధీమహితుడ నరసింహో
శ్రీమంతుడ కోండ్రుపాటి సీతారామా. 29

క. వామన శ్రీధర ధోక్షజ
సామజవరదా నిరుద్ధ సద్గుణస్తోమా
కామాదివిజిత రామా
శ్రీమంతుడ కోండ్రుపాటి సీతారామా. 30

క. విష్ణచ్యుత పురుషోత్తమ
కృష్ణా గోవింద శౌరి కృపజూడుమయా
తృష్ణాదుల దోలుము రో
చిష్ణా చినకోండ్రుపాటి సీతారామా. 31

క. అనిరుద్ధుడ వోమాధవ
వినతాసుతవాహ శ్రీత్రివిక్ర ముపేంద్రా

వనజాక్షా ప్రద్యుమ్నా
చినకొండ్రుపురీనివాస సీతారామా. 32

క. దినకరకులతిలక జనా
ర్దన మునిజనపోష రామ దైవలలామా
జనకుని ప్రియసుత నాథా
చినకొండ్రుపురీనివాస సీతారామా. 33

క. మేచకవర్ణ శరీరా
నీ చతురిమ దెలుపవశమ నేరుపులెల్లన్
వాచస్పతి విధి వేల్పేడు
శ్రీచరణా కొండ్రుపాటి సీతారామా. 34

క. తండ్రోపతండములు భవ
తండంబులలోన జిక్కి తార్మారగు నన్
దండ నేరిచి యఘముల
చెండుము చినకొండ్రుపాటి సీతారామా. 35

క. వింతలు వింతలుగా మది
చింతోత్సాహములు జేరి సిలుగులు బెట్టన్
చెంతన్ రానీకని నిను
చింతించితి కొండ్రుపాటి సీతారామా. 36

క. పరు నడుగక యుండుటయును
పరు లడిగిన నాస్తియనుచు బలుకనియటు నీ
చరణములను గొలిచెదు మది
చిరకృప నిడు కొండ్రుపాటి సీతారామా. 37

క. చంచలమతియుతుడను మీ
రంచితమతు జేసి మనుపు మంబుజనాధా
కొంచెము గొప్పనకను యో
చించకు చినకోంఢ్రుపాటి సీతారామా. 38

క. దండము దశరథనందన
దండము దయజూడుమయ్య దానవహరణా
దండము ఘోరాఘంబుల
చెండుము చినకోండ్రుపాటి సీతారామా. 39

క. చిత్రచరిత్ర పవిత్రా
పుత్రసుమిత్రాదిబంధుపోషిత కరుణా
పాత్రుడ కడ తేర్చుమయా
చిత్రాకర కోండ్రుపాటి సీతారామా. 40

క. క్షణక్షణగండము లనియెడి
కణకులుగల గుండమందు కాలెడుభంగిన్
మిణుకుచునుంటిని బ్రోవుము
చినకోండ్రుపురీనివాస సీతారామా. 41

క. గాసిలి తీవ్రణతిర్యములు
మోసితి కడుదుఃఖవార్ధి మోదములేకన్
రోసితి దాసుడ సేవయె
జేసితి చినకోండ్రుపాటి సీతారామా. 42

క. ఏకశిలను వెలసిన నీ
ప్రాకటగుణవిషయములను, ప్రణుతించుటకున్

ఆకమలభవుని తరమా
శ్రీకర చినకొండ్రుపాటి సీతారామా. 43

క. శ్రీరామ నిను స్మరింతును
శ్రీరామా నన్ను బ్రోవు శ్రితజనవరదా
శ్రీరామా మ్రొక్కెద నో
శ్రీరామా కొండ్రుపాటి సీతారామా. 44

క. పరిపరివిధముల వేడిన
కరివరదా గావవేమి కరుణావార్ధీ
దురితహరణ పరమాత్మా
స్థిరజీవిత కొండ్రుపాటి సీతారామా. 45

క. నారాయణ యన నందను
క్రూరు డజామిళు నాడె కూర్మిబ్రోవవా
తీరున నను కాపాడుము
శ్రీరంగా కొండ్రుపాటి సీతారామా. 46

క. పాంచాలివినుత రామా
సంచితముల నణపు రామ సద్గుణధామా
వంచితభవహార రామా
శించితి చినకొండ్రుపాటి సీతారామా. 47

క. క్షీరము దధిఘృతమధురా
హారంబుల రుచిని మించు నామామృతముఁ
గోరికతో పఠియించితి
జేరుచు దరి కొండ్రుపాటి సీతారామా. 48

క. సీతాపతి మీరేగతి
భూతలమున నన్ను బ్రోచు పూర్ణకృపాబ్ధీ
యేతెరగున కడతేరగ
జేతువా చినకోండ్రుపాటి సీతారామా. 49

క. ప్రతియుగమున జనియించుచు
మతిమంతుల బ్రోచి ధర్మమున్పుచు ధృతితో
క్షితిగల దుష్టుల దునిమిన
క్షితిపతి చినకోండ్రుపాటి సీతారామా. 50

క. శ్రవణమననసంకీర్తన
మవిరత పదసేవ దాస్య వందనములతోఁ
నవవిధు లర్చించు మదిఁ
శివకర నిడుకోండ్రుపాటి సీతారామా. 51

క. జీవము గలంతకాలము
భూవర నీపాదయుగము పూజింతు హృదిఁ
దేవర సన్నిధి జేర్చుము
శ్రీవరదా కోండ్రుపాటి సీతారామా. 52

క. చరమచరాదుల కెల్లను
మరి సుకృతము చేయబూని మంచి పరికరాల్
కరుణ నిడుజనక నన్నేల్
స్థిరచిత్తుడ కోండ్రుపాటి సీతారామా. 53

క. మతిహీనుడ గతి నెరుగక
ధృతియుతు నీదరిని జేరు దృఢమతి లేకఁ

వెతలను బడితిని రామా
క్షితిధర శ్రీకొండుపాటి సీతారామా. 54

క. చెదరని సుఖ మొనగూర్చెడి
సదయుండవు నిత్యుడవును సకలాధారా
ముదమిడు పదవిని నెపు డి
చ్చెదో దెల్పుము కొండుపాటి సీతారామా. 55

క. పచ్చవిలుతునికి తండ్రి
ముచ్చల సంసారజలధి మునిగితినయ్యా
విచ్చేయుము దరి జేర్చగ
చెచ్చెర చినకొండుపాటి సీతారామా. 56

క. చిచ్చును గోల్కష్టంబులు
వచ్చి శరీరంబు జొచ్చి వడి గాల్ప మిముఁ
హెచ్చుగ స్మరింప లే నన్నన
సెచ్చుగ చినకొండుపాటి సీతారామా. 57

క. సదయహృదయుడవు నీమ్రుదు
పదముల హృదినుంచి బ్రోవు పద్మదళాక్షా
వదలక పూజింతును మిము
చెదరని చినకొండుపాటి సీతారామా. 58

క. పంకేజాయతనేత్రా
శంకరసఖ నెంచతరమ జగదుద్ధారా
సంకటహారణా పాలిం
చంకను చినకొండుపాటి సీతారామా. 59

క. కింకరకింకరుడను నీ
సంకీర్తనంబునకు జేర్చు సరణి జూప మీ
సంకోచము విడి దయయుం
చింకను చినకొండ్రుపాటి సీతారామా. 60

క. అండజవాహన మణిస
త్కుండలమకుటాదిభూష కూర్మాకారా
భండనపండిత దైత్యుల
చెండిన చినకొండ్రుపాటి సీతారామా. 61

క. ఒడలెల్ల దడిపి యిసుకలో
బడిపొరలిన నంటునిసుక భక్తితో వార్ధ్యం
బిడునుడుతను గను దయ మె
చ్చెడి బోధ్రువము కొండ్రుపాటి సీతారామా. 62

క. శల్యాయుధహల్యాదుల
నైల్యాదులనెల్ల నణచి నర్మిలితో దక్ష
తుల్యరహితమగు, పదసౌ
శీల్యం బిడుకొండ్రుపాటి సీతారామా. 63

క. ఎంగిలిఫలముల నిచ్చిన
మింగి శబరి నేలితయ్య మేఘశరీరా
శృంగారరూపుడవు శ్రీ
చెంగటగల కొండ్రుపాటి సీతారామా. 64

క. లక్షణకావ్యాదుల నే
పేక్షించక నున్న పద్యవిధు లన్నియు ప్ర

త్యక్షమయి యుండె తనుకృప
శిక్షిత భవకోండ్రుపాటి సీతారామా. 65

క. అప్పా నీచరితంబుల
చెప్పదలచువారు నియతి చెదరక దెలుపన్
తప్పులు రావని దృఢమతి
చెప్పితి చినకోండ్రుపాటి సీతారామా. 66

క. అంజలిడి మెఱుగితో రఘు
కుంజర నాశ్రమల దోలు కోమలదేహా
నెంజిలి పుంజంబుల గా
సిం జెరువుము కోండ్రుపాటి సీతారామా. 67

క. కొండలబోలిన భవములు
మెండుగ నార్జించుకతన మేనిటు శ్రమలం
దుండి నిను బొగడి తఘముల
చెండుము చినకోండ్రుపాటి సీతారామా. 68

క. కనికనక సలిపి తఘముల
అనఘా మదినిల్పి నిన్ను నర్చించెదువా
రనఘాత్ములనుచు వింటిని
చినకోండ్రుపల్లివాస ప్రభు సీతారామా. 69

క. మించిన నీనామస్మర
ణంచుచు నేనున్నతరిన నే కష్టంబుల్
వంచించెను నను దయ బో
షించుము చినకోండ్రుపాటి సీతారామా. 70

క. తలిదండ్రులు కొమరునిపై
చలముంచిన తెరవుయేది చక్రపాణినా
కలుష ముడుప మీరేగద
చిలువశయన కొండ్రపాటి సీతారామా. 71

క. కాలము వృథగా గడచెను
పాలసులను గూడి చెడితి పార్థివముఖ్యా
నేలుము కరుణామృతమున
శీలా చినకొండ్రపాటి సీతారామా. 72

క. ఆకాన సుధ దొరకినగతి
చేకొంటిని తల్లిదండ్రి స్థిరుతా మిమ్మున్
నా కేమికొరత లే దిక
శ్రీకర చినకొండ్రపాటి సీతారామా. 73

క. కోమల నీలశరీరా
హేమాంబర మేరుధీర హేశ్రీధర రా
వే మిది దర్శనమిడు మో
శ్రీమహితా కొండ్రపాటి సీతారామా. 74

క. హరి స్మరణామృతపానము
మరి గోరుచు నుంటి నెపుడు మనసోత్సాహం
బురువొనను నార్యోక్తిని
స్థిరపడజే యో కొండ్రపాటి సీతారామా. 75

క. హస్తామలకన్యాయము
శస్తుడ మిము గొలుచునట్టి జను లందరికిన్

సు స్తిని జేయక సుఖమిడు
సిస్తుడ చినకోండ్రపాటి సీతారామా. 76

క. తరుణారుణమృదుచరణా
శరణార్థుడ శత్రుభీమ శమదమసుగుణా
భరణా కరుణించి నను
చిరకృప నేలోఁకొండ్రపాటి సీతారామా. 77

క. మీనామామృతమధురసు
గానము విన జనువ వ్రాయగా గల్గుమహ
త్త్వానందమె యానందము
జే నొనరుతు కోండ్రపాటి సీతారామా. 78

క. పట్టితి నీపదములు చే
పట్టితి శ్రీరామచంద్ర పావననామా
పట్టిక బ్రోవుము నను జగ
జెట్టీ చినకోండ్రపాటి సీతారామా. 79

క. పెట్టక పోషింపక లే
నట్టిభరము బూను టల నగధర నాతో
గట్టిగ దెల్పక జను జగ
జెట్టీ చినకోండ్రపాటి సీతారామా. 80

క. వట్టివడి మమత లేలా
చుట్టుతిరిగి మొక్క ముఖము జూవ వదేలా
రట్టును జేసెద నిక నిను
చెట్ట లుడుపు కోండ్రపాటి సీతారామా. 81

క. సాయుజ్యము సారూప్యము
లీయుము సాలోక్యములను యిందిరధర నా
కీయుము నీభక్తిని దయ
చేయుము చినకోండ్రుపాటి సీతారామా. 82

[దశావతారములు.]

క. దనుజుడు నిగమములను గొని
చని వార్ధిని జొరగ వానిఁ జంపి నిగమముల్
వనజభవు కిడినతండ్రీ
చినకోండ్రుపురవాస శ్రీశ సీతారామా. 83

క. సుర లసురు లుదధి దరువగ
గిరి నిల్పినకూర్మరూప కీర్తికరుడ నీ
చరణంబుల పూజించెద
స్థిరుడవు చినకోండ్రుపాటి సీతారామా. 84

క. మదమున హిరణ్యనేత్రుడు
చెదరగ భువి జుట్ట వాని జీల్చినశూరా
సదయుడ కిటిపతి నిన్నం
చెద కోండ్రుపురీనివాస సీతారామా. 85

క. నరహరివై దితిసుతునిఁ
బరిమార్చి భయంబు బాపి ప్రహ్లాదునకుఁ
గొరలేనిపదవి నిడితివి
చిరకృప చినకోండ్రుపాటి సీతారామా. 86

క. బలిచే మూడడుగులు గొని
అలహరిహాయు బ్రోచురీతి నాలింపు మొరల్

కలుములచెలినాథా శ్రీ
చెలువొందెడు కొండ్రపాటి సీతారామా. 87

క. జమదగ్నికుమారుడవై
సమయించితి వెల్లరాజసముదయకోట్లన్
యమనియమాదు లెఱుంగను
స్తిమితుడ నే కొండ్రపాటి సీతారామా. 88

క. పదిశిరములు గలదనుజుని
చిదిపినశ్రీరామచంద్ర శ్రితనుతచరణా
సదయాత్మా మది నమ్మితి
చెదరని చినకొండ్రపాటి సీతారామా. 89

క. తాలాంకుడవై దనుజుల
గూలిచి సుజనాళి నెల్ల కూర్మిని బ్రోచే
నీలాంబరధర బ్రోవుము
శీలా చినకొండ్రపాటి సీతారామా. 90

క. బుద్ధుడవై త్రిజగంబుల
శుద్ధమనస్కులను జేసి శుభముల నీయన్
బుద్ధు లిడగ నుదయించిన
సిద్ధిగలుగు కొండపాటి సీతారామా. 91

క. కలిక్యవతారంబున నీ
కలియుగమున బుట్టినట్టి కలుషాత్మకులన్
బలిమిని ద్రుంచితి వౌరా
చెలువా చినకొండ్రపాటి సీతారామా. 92

[షోడశోపచారములు.]

క. ధ్యానము నావాహనమును
మానితపీఠము సుపాద్య మమరెడునర్ఘ్యం
బే నీ కొసగితి గైకొను
శ్రీనుత చినకోండ్రుపాటి సీతారామా. 93

క. ఆచమనము హరి జేయుము
నీచరణాబ్జములసేవ నేర్పుతో జేతుఁ
భూచరఖేచరపూజిత
శ్రీ చినకోండ్రుపురివాస సీతారామా. 94

క. వసనము లుపవీతంబులు
మిసిమిం గలచందనంబు మెప్పగుపూలఁ
నిసి బవ లర్చించెద మిము
సిసలా చినకోండుపాటి సీతారామా. 95

క. అభిషేకము గావింపుడు
త్రిభువనరక్షకుడ భూప దివ్యశరీరా
శుభకర హేమాంబర ల
క్ష్మీభరిత చినకోండ్రుపాటి సీతారామా. 96

క. ధూపము దీపములను గను
మోహరమేశా ముకుంద యోజగదీశా
కోపింపకు గోవిందా
శ్రీపతి చినకోండ్రుపాటి సీతారామా. 97

క. పప్పును చిత్రాన్నము దధి
అప్పడము లపూప మాజ్యపాయస మిగురుల్
యిప్పుడె సాపడు మప్పా
చెప్పితి చినకోండ్రుపాటి సీతారామా. 98

క. కపురపువిడెములు గొనుమా
కపురపుహారతుల నిస్తి కమలదళాక్షా
త్రిపురారిసఖుడ మ్రొక్కితి
శిపిష్టుడ కోండ్రుపాటి సీతారామా. 99

క. అలరులు మంత్రయుతంబుగ
జలజోదర నీ కొసంగి శాస్త్రోక్తముగా
తల వంచియు నుతిజేసితి
చిలువశయన కోండ్రుపాటి సీతారామా. 100

క. ఉయ్యాల లూచుపాటలు
నెయ్యముగను లాలిజోల లిప్పుడు పాడి
నుయ్యాల నూచితి నిదురిం
చియ్యెడ చినకోండ్రుపాటి సీతారామా. 101

క. సెల వొసగుడు గృహకృత్యా
దుల నొనరిచి దీక్షబూను దచ్యుత నీశ్యా
మలరూపాదుల హృది నిడి
చెలగెద చినకోండ్రుపాటి సీతారామా. 102

క. సీతారామాచార్యుడ
గౌతమగోత్రజుడ వేంకటాచార్యుని స

త్రిప్రీత్యగు తాయమసుతుడగ
క్షితిపతి బ్రో వ్కొండుపాటి సీతారామా. 103

క. కందశతాష్టోత్తరముల్
అందంబుగ మాలగూర్చి యర్పించితి నో
యిందిరధర దాల్చుము సిరి
జెందిన శ్రీకొండుపాటి సీతారామా. 104

క. శ్రీసీతాపతిశతకము
వ్రాసెడు విను జదువు వ్రాయువారికి శుభదం
బౌసుఖ మిడి కాపాడెడు
శ్రీసంయుత కొండుపాటి సీతారామా. 105

క. శ్రీయువవత్సర మాఘం
బాయతశుభమైన ధవళపక్షదశమికిన్
వ్రాయుట శతకము పూర్తిని
జేయుటయె నొ్కండుపాటి సీతారామా. 106

క. రవిచంద్రులు గలకాలము
భువి సీతారామశతక మర్చిత మగుతన్
రవిచంద్రనయన రఘువర
శివకర చినకొండుపాటి సీతారామా. 107

క. మంగళహారతి గొను మో
మంగళకర మదనజనక మార్తాండకులో
త్తుంగవ జేర్చుము నను నీ
చెంగట చినకొండుపాటి సీతారామా. 108

శ్రీ సీతారామార్పణమస్తు.

బలభద్రపాత్రుని వెంకటసుబ్బరాయరచిత మగుకీర్తనలు.

'రామా గుణధామా - రవివంశజలధిసోమా'
అను మాదిరికీర్తనలో కొంతద్రుతముగా చదువవలెను.
ద్రుతముగలచోట రెండు అడ్డగీత లుండును.

రాగం జుల్వ తాళం.

1. హనుమా దయగనుమా - హరివంశజలధిసోమా
రణభీమా గుణధామ బ్రోవుమా ||హను||

2. అంజనీపుత్రా - శ్రీకపి - కుంజర ఘనగాత్రా - రంజిల్లు
నీపాద - కంజములపై నొఅగి=మంజులసుమనిచయంబుల
మరియర్పింతుము భక్త-పుంజంబుల- నెంజిలులను - భం
జించినబలవంత. ||హను||

3. రాముముద్రిక - కడు-ప్రేమతో గైకొని- కోమలాంగి-
సీత కొసగి - ఆమె యొసగినయానవాలును = రాముని
కిచ్చినస్వామి - నేమరకను నీనామ - స్తోమంబుల నీమం
బున - నెంతుము మది - ధీమంతుడ ||హను||

4. అంబురాశిని - మిగుల వి - జృంభణంబున - అంబ
రంబు నంట నరిగి - యావలివైపు లంకలోజేరి = కుంభీం
ద్రముపై సింహము - కుప్పించినవిధి దూకుచుగంభీరధ్వని
జేయుచు - ఘనదనుజుల ఖండించిన ||హను||

5- వాలానలంబున - దనజు - ప్రోలు గాల్చితో - ఫాల
నేత్రుపరమపుత్ర - పాలనజేయు - భక్తపోష = బాలా

ర్క-ద్యుతిజాలా - భవమోచననుతశీలా - కాలానలసమ
వాలా - కడుచిత్రము నీచరితము ||హను||

6. సుజ్ఞానరూపివీ - వరశూరజ్ఞానజైత్రివీ - అజ్ఞానులగుమమ్ము
సుజ్ఞానులను జేయు - ప్రజ్ఞాధికుడవాని - ప్రస్తుతించితి
మయ్యా=సుజ్ఞానము బోధించిన అజ్ఞానము హరియింపద -
ప్రజ్ఞాధికుడ కీర్తి ప్రజ్వరిలంగను జేయుము ||హను||

7. నవవిధంబులతో - వ్యాకర - ణాదిశాస్త్రముల్ - పవలు
వేలుపునొద్ద జదివిన - పవమానతనయా - భక్తపాదా
శ్రిత=అవనిజపతి యగురాముని- యర్చించెదుభక్తుడవని-
తవధ్యానము జేసెదుమము తరియింపగజేయుమయ్యా ||హ||

8. కొండుప్రాట్పురికి - నివసించు - చుండుదైవమా - ఖండ
తేజ - భండనో - ద్దండపండితుండ మొరవిను - చుం
డియు గావవ కో - దండపాణిభక్తుడ నీ - యండజేరి -
యుండగోరు - చుండెడునీ - భక్తులము ||హను||

9. కరుణజూడుమా - కేలోడ్తు - కపికులోత్తమా - శరణు
శరణు జగదేకశూరా - పరమపురుష పరితాపముల=దరి
జేరగ రానీకని - గురిగా నిను వేడుకొనిన- మరి వేంకట
సుబరాయుని - కరుణించిన - కపిశేఖర ||హను||

'అడుగుదాటి కదలనివనూ - నా కభయమివ్వక నిన్ను విడను' అనుమాదిరి

కాంభోజిరాగము. అటతాళము.

1. పట్టాభిరామ శ్రీరామా-ననుచే-పట్టి బ్రోవర రఘురామా
పట్టని బ్రోవుమాని - గట్టిగ వేడిన చే- పట్టి బ్రోవాకుం

టివి - జట్టిసంగతో దెల్పు = గుట్టుగా ని న్నడిగినను చెవి -
బెట్టకుంటి విదేమిచిత్రిమొ - రట్టుజేతును పదుగురిలో
నడికట్టుబట్టుక నిల్పుదునుసుమి ||పట్టా||

2. సచ్చిదానందమయమూర్తీ - అభయ - మిచ్చి కదలుము
రామమూర్తీ - స్వచ్ఛమౌ యాసీత - లక్ష్మణాదులతోడ -
వచ్చి దర్శనమిచ్చి - దరిజేర్చుమని గోరి = తుచ్ఛసుఖ
ము ల - నొల్ల నిక హరి - సచ్చరిత నీనామమధురస -
మిచ్చదీరగ గ్రోలుబుద్ధిని - హెచ్చుగా నిమ్మంటి రామ
||పట్టా||

3. కఠినమాడితినంచు నన్నూ - బహుకఠినశిక్షలో నుంతు
ననుచూ - దిటవరినంచు నీమది నెంచుచున్నను - కుటిల
కుంతలయౌ మా - యమ్మ సీతమ్మతో = పటుతరంబుగ
మనవిజేతును - నిటుల నిటులని మాయనడతలు - చటుల
మతితో దెల్పి నిను నే - కఠినశిక్ష నొనర్పజేతును||పట్టా||

4. సామదానభేదదండో - పాయా - సద్విధముల నీకు
దెలుపా - యేమి యెరుంగానివానిరీతిగ నుండి - తామసు
డని నన్ను - దండించుచుంటివి = కోమలాంగ సుధీర
రామా - వేమ రిటు నను కష్టములలో - పేమపీ డిటు
జేయభావ్యమ - రామరామ హరేహరే శ్రీ ||పట్టా||

5. గడిమైన నీనామ మిడకా - భక్తి - నిడి శ్రీరామరామ
యనుచూ - వడివడిగ కాలంబు - జనునని తడబడక -
కడుధైర్యమున హృది - చెడనిపదవని నమ్మి = అడుగడుగు

నకు లయ - విడక నడుగిడి - వడమివతి - శ్రీరామ
హరియని - విడువకను నిను - నడుపుచుంటిని - బెడద
లుడుపవలదేల రామ ||పట్టా||

6. తప్పు లున్నవటంచు నెంచి - రామ - ముప్పుదోలవ మది
యోచించి - తప్పులున్నవరు తండోపతండములు -
ఒప్పుగ నీనామ మెప్పుడూ దలచిన=తప్పులెల్లను దగ్ధ
మౌనని - యొప్పుశాస్త్రంబులలో జెప్పిన - దొప్పునని
బుధులెల్ల జెప్పిరి - తప్పదిక రామప్ప బ్రోవర ||పట్టా||

7. భక్తసంరక్షణుడవానీ - భక్తపుంగవులు - దెల్పంగ వినీ -
భక్తిముక్తి లొసంగి - భవభయంబులు బాపి - భక్తి
యొసగినరామ - భూపాలతిలక హరి=భక్తిహీనుడ శక్తిహీ
నుడ - యుక్తిహీనుడ - భక్తి నీపయి - వ్యక్తి నిలుపగ
జాలగా - నశక్తుడను - రిక్తుడను రామా ||పట్టా||

8. శ్రీకోండ్రుపురవాసరామా - కృష్ణ - రాకేందుముఖజిత
కామా - శ్రీకమలాసనా - సేవితపదారవింద - లోకో
త్తరా రామా - రామరామాహరే=లోకపాలన శ్రీకరా
సుగుణాకరా కరుణాకరా - నైకసాష్టాంగములు రామా-
నీకు నిరతము జేతు రామా ||పట్టా||

9. శరణాగతత్రాణబిరుదూ - యెచట - మరుగూన దాచితి
రామా - కరి యహల్యశబరి - గరితాదిభక్తుల - మరి
గాచి తనమాట - సరిజూపుతరి యేది=విరివిగను బలభద్ర
పాత్రుని - వేంకటాసుబ్బరాయుడిక నీ - తగుణమున

రక్షింపకున్న నీ - చరితమంతయు చాటు జగమున
॥పట్టాభిరామ శ్రీరామా॥

'భజనా సేయుదాము రండి' అనుమాదిరి.

మోహనరాగము - ఆదితాళము.

1. శ్రీరామనామమాధుర్యం - శ్రీరామసేవ మహదైశ్వర్య
ధుర్యం ॥శ్రీరా॥
శ్రీరామమాధుర్యం - దివ్యామృతతుల్యం=శ్రీరామస్మరణా
మృతంబు - గ్రోలు - వారికి గల్గు నైర్మల్యం - కడ -
తేరుమార్గము జూపుధైర్యం - బొసగు - మేరమీరిన
నామామృతవర్యం - కారుణ్యమున కాలవాలం గాంభీ
ర్యం ॥శ్రీరా॥

2. అండాపిండాండబ్రహ్మాండోదరుండయిన - పుండరీకాక్షు
హృత్పుండ - రీకమందుండి వెల్గొచునుండ - యాఖండ
రూపుడె మనకండా - పీడకుండా ప్రార్థించూచునుండా
శ్రీకో - దండపాణియె బ్రోచుచుండ - దండధారుని
భయము - నుండదని నమ్మండి ॥శ్రీరా॥

3. హనుమంతవరదుండు - నాశ్రితకాముండు - గుణయు
తుడు గుణరాహితుండు - వినతానందనవాహనుండు -
ఘనుడు కృపాంతరంగుండూ - వనజాతాయతనేత్రుండూ-
యినకులోద్ధారుండు - యిందిరేశుండైన ॥శ్రీరా॥

4. దండకావమాద్యుత్రమై - యుండునీవ్యాధీని= ఖండించుదివ్యౌ
షధంబు - శ్రీకో - దండరామునిస్మరణంబు - జేయు
చుండిన - చెడనీసుఖంబు - గల్గు - రండు - భక్తాలు
ముదంబూ - తోడఖండాజ్యోతిరూపు భజనంబె నుదినంబు
॥శ్రీరా॥

5. వెరపూలెల్లా దీర్చు - వెంకాటసుబ్బరాయ - వరదూడు
శ్రీకోండుర్పాటి - పుర - ధామూడా - శ్రీరాముపాట -
రామరత్నాలు జేర్చినమూట - మంచి - అరుదైన-మోతు
పురిబాట - జ్ఞాన - సరసులెల్లా - జేరుచోట - నోట
బాడీన రుచిబుట్టుతేట యగుపాట శ్రీరామ॥

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

13045